రాగం :     తాళం :     గానం :

రచన : వారణాసి నాగలక్ష్మి     సంగీతం : కె. రామాచారి

# 30. సుమాల

ప॥ సుమాలు తాకగానే సుగంధాల సవారీ
వనాలు చేరగానే వసంతాల కేళీ
పూలమ్రోల వాలి మధుపాలు మధువు గ్రోలి
నలు దిశలా ఉల్లాసం ఊయలూగాలి ॥సుమాల॥

చ॥1 కోకిలమ్మ తీరి, ఆ కొమ్మ చివర చేరి
మురిపాల పూతలేరి, చేసింది కచేరి
మామిడమ్మ కోరి, కొసరి చిగురులేరి
తేనే జాలువారే ఆ కంఠమాధురి
కుసుమాల సొగసుచూసి, భ్రమరాల కనులు చెదరి
ఝుంకార సంగతులతో వనమెల్ల సందడి
అందాలు జాలువారే మందార పూలచేరి
భృంగాలు తనివి తీరా చేసేను అల్లరి ॥సుమాల॥

చ॥2 సోయగాల తీగ ఆ నిరులు బరువు కాగా
చాలించి బెట్టు సరిని వాలింది కొమ్మపై
ఆ పూల సొగసులన్నీ దోచేటి తేటులన్నీ
విడిదైన మావి కొమ్మే వేడుకల వేదిక
రాగాలు వేయి జారి గనుకాల గంపలూరి
స్వరఝురులు వెల్లువయ్యే పికనాద మంజరి
వసంతాలు వాలి వనాలపూల తేలి
రంగు రంగుల చిలకమ్మలు ఆడేను హోలీ ॥సుమాల॥

LITTLE MUSICIANS ACADEMY INDIA Since 1999